క్లుప్తంగా

ప్రత్యేక ప్రార్థనలు

హుజూరాబాద్: పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో గురువారం కృతజ్ఞత కానుకల పండుగ ఘనంగా జరిగింది. చర్చి ఫాదర్ రెవరెండ్ జాన్ బాబు, సొల్లు సుదర్శనం దైవ సందేశం, ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం చర్చికి క్రైస్తవులు వివిధ రకాల కూరగాయలు, పిండివంటకాలు తీసుకొచ్చి వేడుకను వైభవం జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రియాంక శరత్, గూడూరు రవీందర్, సొల్లు మహేందర్, హిమవంతు, వేముల పుష్పలత, గూడపు సురేఖ, సొల్లు సునీత, సొల్లు మహేందర్ ఉన్నారు.

కమిటీలు, కమిషన్లతో కాలయాపన

రామడుగు: ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండానే ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు కమిటీలు, కమిషన్లతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాదిగలు ధర్మ యుద్ధానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్‌మాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ విభాగాల మండల స్థాయి సమావేశంలో మాట్లాడారు. ఏళ్లుగా పోరాటాలు చేసి సుప్రీంకోర్టు ద్వారా సాధించుకున్న వర్గీకరణను అమలు చేయకుండా ఉద్యోగాలను భర్తీ చేస్తూ ప్రభుత్వం నమ్మకద్రోహం చేస్తోందని మండిపడ్డారు. వర్గీకరణ అమలు చేయకుండా రేవంత్‌రెడ్డి సర్కారు అన్యాయం చేస్తుందన్నారు. సమావేశంలో నాయకులు కొత్తూరి రాజన్న, జెట్టిపల్లి అనిల్, గజ్జెల నాగరాజు, రేణుకుంట అశోక్, రాళ్ల నరేష్, నమిలికొండ ప్రభాకర్, దాసరి రవిశాస్త్రి, సీపెల్లి మధు, చిలుముల లక్ష్మణ్‌పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు

జమ్మికుంట: మండలంలోని మాచనపల్లి గ్రామంలో వావిలాల పీహెచ్‌సీ డాక్టర్ ఫర్హానుద్దీన్, పాపక్కపల్లి గ్రామంలో డాక్టర్ రాజేశ్ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరాలు నిర్వహించారు. 205 మందికి వైద్య పరీక్షలు చేసి మందుల పంపిణీ చేశారు. 8 మంది జ్వర పీడితుల రక్త నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణ కోసం ల్యాబ్‌కు పంపించారు. అనంతరం సీజనల్ వ్యాధులు, పరిసరాల శుభ్రత, దోమల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్స్ సదానందం, కుసుమ కుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు సావిత్రి, రమ, పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్, నరేందర్‌రెడ్డి, ఆశాలు రమాదేవి, కవిత, లక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

కేజీబీవీలో

ఇల్లందకుంట: మండలంలోని కేజీబీవీలో ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు డా.తులసీదాస్, డా.కళ్యాణ్ విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత పాటించాలని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎలిగేటి లావణ్య, ఏఎన్ఎం రోజారాణి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

నివాళి



నివాళి అర్పిస్తున్న నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని జ్యోతిరావుపూలే చౌరస్తా వద్ద పట్టణ,మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో గురువారం మహాత్మాజ్యోతిరావు పూలే వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, సీఐ తిరుమల్‌గౌడ్, నాయకులు పాల్గొన్నరు.

దీక్షా దివస్‌కు తరలిరావాలి



మాట్లాడుతున్న వెంకన్న, నాయకులు

గన్నేరువరం: తిమ్మాపూర్ మండలం అల్గునూర్‌లో శుక్రవారం నిర్వహించే దీక్షా దివస్‌కు పార్టీ నాయకులు, ఉద్యమకారులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న అన్నారు. గురువారం మండలకేంద్రంలో మాట్లాడారు. కేసీఆర్ చచ్చుడో..తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో చేపట్టిన దీక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, లక్ష్మణ్, సుధాకర్, ప్రభాకర్, శంకర్, కుమార్, చంద్రం, చంద్రారెడ్డి, రాయమల్లు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

చొప్పదండి: మండలంలోని భూపాలపట్నం, వెదురుగట్ట గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ గురువారం పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చందు, నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్, చందు, కొట్టె అశోక్, ముద్దం తిరుపతిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

- కబ్జాకు గురవుతున్నా షాదీఖాన స్థలం
- రూపురేఖలు కోల్పోతున్న వైనం
- పునర్నిర్మాణం చేయాలని వేడుకోలు

సౌకర్యాలు కరువు



హుజూరాబాద్ పట్టణ శివారులోని షాదీఖాన

హుజూరాబాద్: పట్టణ శివారులోని ఎస్సారెస్పీ కాలువ పక్కన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లింల సంక్షేమం కోసం అప్పటి టీడీపీ ప్రభుత్వం 20 గుంటల ప్రభుత్వ భూమిని షాదీఖానా కోసం కేటాయించింది. షాదీఖాన తూతూ మంత్రంగా నిర్మించినా సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రస్తుతం రూపురేఖలు కోల్పోయింది. 2003లో అప్పటి ప్రభుత్వ హయాంలో సుమారు రూ.50 లక్షలు వెచ్చించి నిర్మించారు. మొదట్లో షాదీఖానలో పెళ్లిళ్లు, పుట్టినరోజు వేడుకలు, చిన్నచిన్న ఫంక్షన్లు బాగా జరిగేవి. ముస్లింలేకాకుండా ఇతర వర్గాల వారు కూడా చిన్న మొత్తంలో నగదు చెల్లించి ఫంక్షన్లు చేసుకునేవారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజలకు షాదీఖాన ఎంతో వెసులుబాటుగా ఉండేది. కానీ సౌకర్యాల కల్పించడంతో అధికార యంత్రాంగం శ్రద్ధ తీసుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది.

ప్రైవేట్ కల్యాణ మండపాల ధరలు పైపైకి

పెళ్లిళ్ల సీజన్‌లో ఒక్కో కల్యాణ మండపం అద్దె రూ.50 వేల నుంచి లక్షకు పైగానే ఉంటుంది. నిరుపేద కుటుంబాలకు చెందిన ముస్లింలు, ఇళ్లు లేనివాళ్లు కూతురు, కొడుకు పెళ్లి జరిపించాలంటే ఇబ్బందులు పడేవారు. ఇంటి ముందు పెళ్లిచేయాడానికి స్థలం లేకపోవడం కాలనీలో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తడంతోపాటు వాహనదారులకు ఆటంకం ఏర్పడుతుండేది. ఫలితంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే షాదీముబారక్ డబ్బులు కల్యాణ మండపాల అద్దెలకు సరిపోతుందంటూ ముస్లింలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కబ్జాకు గురవుతున్న షాదీఖానా స్థలం

షాదీఖానకు అప్పటి ప్రభుత్వం ఇరవై గుంటల భూమి కేటాయించగా చుట్టూ ప్రహరీ లేకపోవడంతో స్థలం ఆక్రమణకు గురవుతోందని ముస్లింలు వాపోతున్నారు. హుస్నాబాద్‌కు వెళ్లే ప్రధాన రోడ్డును ఆనుకొని షాదీఖాన ఉండటంతో స్థలాన్ని కొంతమంది కబ్జాకు పాల్పడుతున్నారు. షాదీఖానను పునర్నిర్మాణం చేయాలంటూ గత ప్రభుత్వ హయాంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు సైతం ముస్లింలు వినతులు అందించినా షాదీఖాన పునర్నిర్మాణానికి అడుగులు ముందుకుపడటం లేదు.

ఇబ్బందులు పడుతున్నాం



పెళ్లిళ్లు, ఫంక్షన్లు చేయడానికి ప్రైవేట్ కల్యాణ మండపాల అద్దెను చూస్తే భయమేస్తోంది. అద్దెకు ఉంటున్న వాళ్లు ఫంక్షన్లు చేసుకోవాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. షాదీఖానను ప్రభుత్వం ఆధునీకికరించి ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడాలి.

– మహమ్మద్ అబిద్‌పాషా, ప్రైవేట్ ఉద్యోగి, హుజూరాబాద్.

వైభవం కోల్పోయింది



ఒకప్పుడు షాదీఖానలో పెళ్లిళ్లు, చిన్నచిన్న ఫంక్షన్‌లతో కళకళలాడేది. ఇప్పుడు వైభవం కోల్పోయింది. షాదీఖానను ఆధునీకికరిస్తే చిన్న, మధ్య తరగతి కుటుంబాల ముస్లింలకు మేలు జరుగుతుంది. ప్రజాప్రతినిధులు స్పందించాలి.

– సయ్యద్ మునీరుద్దీన్, విశ్రాంత ఉద్యోగి, హుజూరాబాద్

వినతులు సమర్పించాం



షాదీఖాన పునర్నిర్మాణం కోసం గత, ప్రస్తుత ప్రజాప్రతినిధులకు వినతులు సమర్పించాం. నిర్మాణం కోసం అడుగులు ముందుకుపడటం లేదు. ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తే చిన్న, మధ్య తరగతి కుటుంబాలకు మేలు జరుగుతుంది.

– మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, ఈద్గా, ఖబ్రస్తాన్ మేనేజ్‌మెంట్ అధ్యక్షుడు, హుజూరాబాద్

శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



మాట్లాడుతున్న కమిషనర్ ఎండీ అయాజ్

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో పరిశుభ్రత, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్, చైర్మన్ రాజేశ్వర్‌రావు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం ప్రజాపాలన వారోత్సవాల సందర్భంగా వార్డు ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్, రెవెన్యూ, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. డ్రైనేజీల్లోని చెత్త, పూడిక తొలగించాలన్నారు. సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించి కళాకారులను గుర్తిస్తామన్నారు. డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాలకు మున్సిపల్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని, ఇంటి, నల్లాపన్ను వసూలు చేయాలన్నారు. మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ నరేశ్, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి,వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

మానకొండూర్: మండలంలోని చెంజర్ల 33 / 11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని చెంజర్ల, ఈదుల గట్టుపల్లి, ఖాదర్‌గూడెం, పెద్దూరు పల్లె, నిజాయితీ గూడెం గ్రామాల్లో శుక్రవారం కరెంట్ సరఫరాకు అంతరాయ కలగనుంది. నేషనల్ హైవే పనుల దృష్ట్యా మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలని చెంజర్ల సబ్‌స్టేషన్ ఏఈ లక్ష్మణమూర్తి ప్రకటనలో తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల అడ్డగింత



మానకొండూర్: మండల కేంద్రంలో ఇసుక ట్రాక్టర్లను మహిళలు గురువారం అడ్డుకున్నారు. మానేరు వాగు నుంచి వందలాది ట్రాక్టర్లు రాత్రి పగలు తేడా లేకుండా మానకొండూరు తూర్పు దర్వాజ నుంచి గడి ముందు నుంచి చెరువు కట్ట మీదుగా నిత్యం వందల ట్రాక్టర్లు ఓవర్ స్పీడ్‌తో ఇష్టారీతిగా వెళ్తున్నాయని మహిళలు ఇసుక ట్రాక్టర్లను గడి వద్ద అడ్డుకొని ఆందోళన వ్యక్తం చేశారు. దుమ్ము, ధూళితో నరకయాతన అనుభవిస్తున్నామని, పల్లె మీదుగా వెళ్లడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామం లోపల నుంచి వెళ్లడంతో విద్యార్థులు, చిన్నపిల్లలు భయపడుతున్నారని, ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని, ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని బతుకుతున్నామని వాపోయారు. అర్ధరాత్రి కూడా ఇసుక ట్రాక్టర్లు నడుస్తూనే ఉన్నాయని, అతివేగంగా నడుపుతూ స్పీడ్ బ్రేకర్ల వద్ద ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో పిల్లలు, పెద్దలు ఉలిక్కిపడుతున్నారని, ఎన్నిసార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా రెవెన్యూ, పోలీసు అధికారులు పట్టించుకొని న్యాయం చేయాలని కోరారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో శ్రీనివాస్

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికయ్యారు. అరవింద్, సాయిశ్రీ హర్షిత్, శృభనిహాస్ మండల టీంగా పాల్గొనగా జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఎంఈవో శ్రీనివాస్ గురువారం విద్యార్థులను అభినందించారు. రెసిడెన్షియల్ విభాగంలో రుక్మాపూర్ శివారులోని సైనిక శిక్షణ పాఠశాల విద్యార్థులు చెకుముకి పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీలలో రిశ్వంత్, హర్షిత్, తేజేశ్వర్ హాజరై ప్రతిభ కనబరిచారు. డిసెంబర్ 14 నుంచి 16 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నాయి. విద్యార్థులను లైబ్రేరియన్ సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ కల్నల్ కేసీరావు, ప్రిన్సిపాల్ కాళహస్తీ, తదితరులు అభినందించారు.

కరపత్రం ఆవిష్కరణ

జమ్మికుంట: హైదరాబాద్‌లో డిసెంబర్ 1న నిర్వహించే మాలల సింహగర్జన మహాసభను విజయవంతం చేయాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు పసుల రామూర్తి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో సింహగర్జన కరప్రతాన్ని ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని రాజ్యాంగా విరుద్ధంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సరికాదని, మందకృష్ణ మాదిగను పావుగా వాడుకొని దళితుల మధ్య కొన్ని వర్గాలు చిచ్చుపెడుతున్నాయని ఆరోపించారు.

- **అర్థంకాని పాఠాలు రివిజన్ చేయాలి**

హుజూరాబాద్: విద్యార్థులకు అర్థం కాని పాఠ్యాంశాలను రివిజన్ చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. విద్యార్థులకు వార్షిక పరీక్షలకు సంబంధించి పలు సూచనలు చేశారు.

- **రైతులకు అండగా ప్రభుత్వం**

గంగాధర: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకుంటూ అండగా నిలుస్తోందని గంగాధర మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జాగిరపు రజిత–శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు పండుగ సందర్భంగా గురువారం మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు సమావేశంలో మాట్లాడారు.

- **పర్యవేక్షణ కరువు**

హుజూరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లలో విద్యార్థులు తినే ఆహారం పై సంబంధిత అధికారులతో పాటు వార్డెన్ల పర్యవేక్షణ కరువైందని జనతాదళ్ (సెక్యులర్)పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసు ఆరోపించారు. పట్టణంలో గురువారం మాట్లాడారు.

సంక్షిప్త వార్తలు

- **వాటర్ ట్యాంకుల వితరణ**

చొప్పదండి: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చొప్పదండి లయన్స్ క్లబ్ సభ్యులు గురువారం రూ.12 వేల విలువ చేసే రెండు వాటర్ ట్యాంకులను వితరణ చేశారు.

- **దరఖాస్తుల ఆహ్వానం**

రామడుగు: మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో వాచ్‌మెన్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ ఒక ప్రకటనలో కోరారు. మండలానికి చెందిన మహిళలు, పదో తరగతి చదివినవారు డిసెంబర్ 2న ఎంఆర్సీ ఆఫీసుకు రావాలని సూచించారు.

- **అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం**

జమ్మికుంట: గురుకుల పాఠశాలల్లో కలుషిత ఆహారంపై ప్రశ్నిస్తే బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు గెల్లు శ్రీనివాస్‌ను ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు ఆవుల తిరుపతి గురువారం ప్రకటనలో ఖండించారు.

- **విద్యార్థులకు అభినందన**

సైదాపూర్: ఆకునూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వాలీబాల్ క్రీడల్లో రాణిస్తూ రాష్ట్ర స్థాయిక్రీడలకు ఎంపికయ్యారు. విద్యార్థులను గురువారం హెచ్ఎం రామస్వామి అభినందించారు.

- **తనిఖీలు నిర్వహించాలి**

చొప్పదండి: సంక్షేమ హాస్టళ్లలో అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేశ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని శ్రీచైతన్య కళాశాలలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.

- **అట్రాసిటీ కేసు నమోదు**

జమ్మికుంట: కులం పేరుతో దూషించిన వ్యక్తిపై గురువారం అట్రాసిటీ కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు.

- **అన్నదానం**

చొప్పదండి: పట్టణంలోని శ్రీవెంకటేశ్వర మణికంఠ ఆలయంలో అయ్యప్ప మాలధారణ భక్తులకు గురువారం దారుల్ ఖైర్ సొసైటీ సభ్యులు అన్నదానం చేశారు.

- **ధాన్యం చోరీ**

శంకరపట్నం: ఆరబోసిన ధాన్యాన్ని కుప్పగా చేసి ఇంటికి రాగానే చోరీ చేశారని మొలంగూర్‌కు చెందిన రైతు తుమ్మ వెంకటపతి ఆరోపించాడు.

హెచ్‌ఎంలతో డీఈవో సమీక్ష



మధ్యాహ్న భోజన నిర్వాహకులతో మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రావు

హుజూరాబాద్: పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం స్కూళ్ల హెచ్‌ఎంలతో మధ్యాహ్న భోజన నిర్వహణపై డీఈవో జనార్దన్‌రావు సమీక్ష నిర్వహించారు. భోజనాన్ని హెచ్‌ఎంలు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. అనంతరం వంట నాణ్యతతో వండాలని భోజన నిర్వాహకులకు సూచించారు.

గంగాధర: మెనూ ప్రకారం భోజనం వండించాలని ఎంఈవో ప్రభాకర్‌రావు సూచించారు.

రామడుగు: మండలంలోని గుండి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంఈవో వేణుకుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

సైదాపూర్: సోమారం ఆదర్శ పాఠశాలను ఎంఈవో కె.శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు.

చిగురుమామిడి: మెను ప్రకారం భోజనం అందించాలని ఎంఈవో పావని కోరారు. సుందరగిరి లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.



కన్నుల పండువగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

మానకొండూర్: మండలంలోని లలితాపూర్‌లో బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం కన్నుల పండువగా జరుతుతోంది. గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపనతో పాటు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. వేముగంటి ప్రసాదర్‌రావు అన్నదానం నిర్వహించారు. వేడుకలో మాజీ సర్పంచ్ కొండయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఓదెలు, మర్రి శ్రీనివాస్, సామకూరి నర్సింహారెడ్డి, వెల్మారెడ్డి, పొలవేని రాజలింగు, బల్ల కిష్టయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



హుజూరాబాద్: మండలంలోని కనుకులగిద్దె గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డుకు ఇరుపక్కల ఉన్న మురుగు కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయి. కాలువల వెంట పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో దుర్వాసన వెలువడుతోందని, దోమలు వృద్ధి చెందుతున్నాయని, ఫలితంగా రోగాలబారినపడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
టి.సునీత, ఎంపీడీవో, హుజూరాబాద్ సెల్ నం: 99899 30709

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

పేదలకు సీఎంఆర్‌ఎఫ్ అండ



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే సత్యం

గంగాధర: ముఖ్యమంత్రి సహాయనిధి పేదకుటుంబాలకు అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక భరోసాగా నిలుస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామానికి చెందిన బొల్లబత్తిని లక్ష్మికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును గురువారం అందజేశారు. ప్రమాదం, అనారోగ్యం పాలైనప్పుడు ప్రయివేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందన్నారు. నాయకులు రోమాల రమేశ్, దుబ్బాసి బుచ్చయ్య, దోర్నాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నెట్‌బాల్ పోటీలకు ఎంపిక

చొప్పదండి: జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు పట్టణంలోని సాంఘిక సంక్షేమ సమీకృత వసతి గృహం విద్యార్థులు ఎంపికయ్యారు. గురువారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలని ఎమ్మెల్యే కోరారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ, కాంగ్రెస్ పట్టణశాఖ మహిళా విభాగం అధ్యక్షురాలు స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' రికార్డులు పకడ్బందీగా ఉండాలి

జమ్మికుంట: ఉపాధి హామీ పథకం పనుల రికార్డులు పకడ్బందీగా ఉండాలని ఎంపీడీవో భీమేశ్ అన్నారు. గురువారం కార్యాలయంలో 15వ విడత సామాజిక తనిఖీపై కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు జరిగిన పనులపై తనిఖీ ఉంటుందని, పనుల రికార్డులు తనిఖీ బృందంకు అప్పగించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏపీవో లక్ష్మణ్, ఎస్ఆర్పీ సుశీల, పంచాయతీ కార్యదర్శులు, టీఏఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా పంటలు సాగు చేయాలి



రైతులతో మట్లాడుతున్న డీడీఏ ఛత్రునాయక్

శంకరపట్నం: భూసార పరీక్షల ఆధారంగా రైతులు పంటలు సాగు చేయాలని రైతు శిక్షణాకేంద్రం డీడీఏ ఛత్రునాయక్ అన్నారు. మండలంలోని కరీంపేటలో గురువారం ధాన్యం కొనుగోళ్ల కేంద్రంలో రైతులతో మాట్లాడారు. వరి కొయ్యలు కాల్చకుండా రొటోవేటర్‌తో దున్నుకుంటే ఎరువుగా మారి భూసారం పెరుగుతుందన్నారు. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు వేసుకోవాలని సూచించారు. ఏడీఏ శ్రీధర్,ఏవో వెంకటేశ్, ఏఈవో స్రవంతి, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఏఐ టెక్నాలజీ స్కిల్స్ నేర్చుకోవాలి

హుజూరాబాద్: విద్యార్థులు ఏఐ టెక్నాలజీ స్కిల్స్ నేర్చుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కిట్స్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ అన్నారు. మండలంలోని సింగాపూర్ గ్రామం కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఐదు రోజులపాటు ఏఐ ఇన్ వెబ్ డెవలప్‌మెంట్ ఫ్రమ్ ఆటోమేషన్ టు ఇన్నోవేషన్ ప్రోగ్రాంను గురువారం ప్రారంభించారు. కొత్త టెక్నాలజీలపై విద్యార్థులు అవగాహన ఏర్పరుచుకోవాలన్నారు. అనంతరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కె. రవీంద్రబాబు మాట్లాడుతూ.. వర్క్ షాప్‌ను కిట్స్ సైబర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, ఏఐ టెక్నికల్ స్కిల్స్ ట్రైనింగ్ ఇచ్చేందుకు బ్రెనో విజన్ కంపెనీ నుంచి నిపుణులను రప్పించామని తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్లు యాకుబ్, జి దీపక్, బ్రెనోవిజన్ నిపుణులు ఓబులయ్య, శ్రావణ్య, స్ఫూర్తి, నారాయణస్వామి ఉన్నారు.

విద్యార్థు క్షేత్ర సందర్శన



వ్యవసాయ క్షేత్రం వద్ద రైతుతో విద్యార్థులు

ఇల్లందకుంట: మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ నిపుణుడు, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత గారంపల్లి శ్రీకాంత్ వ్యవసాయ క్షేత్రాన్ని గురువారం మల్లారెడ్డి, చైతన్య యూనివర్సిటీతో పాటు లక్నో యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు సందర్శించారు. దేశీ విత్తనాల విశిష్టతను రైతు విద్యార్థులకు వివరించారు.

సన్మానం



రవిని సన్మానిస్తున్న నాయకులు

హుజూరాబాద్: హుజూరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా తునికి రవి ఎంపిక కావడాన్ని హర్షిస్తూ గురువారం మాదిగ మేధావుల ఫోరం వైస్ ప్రెసిడెంట్ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి రొంటాల సుమన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ముక్క రమేశ్, నాయకులు రామ్‌శంకర్ గౌడ్, వేల్పుల రత్నం, ప్రభాకర్, ఎర్ర రాజు, కండె తిరుపతి, మార్త రవీందర్, మోరె సతీశ్, బండ కిషన్, బొడ్డు ఐలయ్య, ప్రకాశ్, తునికి సమ్మయ్య, రామ్ రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బాసటగా నిలుస్తాం

చొప్పదండి: రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. విద్యార్థులకు అండగా నిలుస్తామని, హాస్టల్ విద్యార్థులు పిట్టల్లా చనిపోతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సత్యరాజ్‌వర్మ, జిల్లా అధ్యక్షుడు సురేశ్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, స్వామి, సోను, తదితరులు పాల్గొన్నారు.